# <u>ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన</u>** **<u>ది.21.09.2025</u>**

**దసరా ఉత్సవాలలో ఎలాంటి అవాంతరాలు లేకుండా భక్తులు అమ్మవారి దర్శనం చేసుకునేలా భక్తితో విధులు నిర్వహించాలి. నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.,గారు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఏ.ఎస్.గారు**

ది.22.09.2025వ తేదీ నుండి ది.02.10.2025వ తేదీ వరకు విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా ఉత్సవాల వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా తెలంగాణా,కర్నాటక ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. ఈ నేపథ్యంలో నగరానికి విచ్చేసే భక్తులు మరియు యాత్రికుల భద్రత దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారి ఆధ్వర్యంలో సుమారు 4500 మంది అధికారులు మరియు సిబ్బందితో ప్రణాళికాబద్ధంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

దసరా బందోబస్తు సందర్భంగా వివిధ జిల్లాల నుండి విధులు నిర్వహించడానికి వచ్చిన సిబ్బంది మరియు అధికారులకు ది.21.09.2025వ తేదీన గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు నిర్వహించిన సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.,గారు దసరా బందోబస్త్ విధులపై పలు మార్గదర్శకాలు, సూచనలు మరియు సలహాలను అందించి దిశానిర్దేశం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ ......విజయవాడ నగరంలో పదకొండు రోజుల పాటు జరిగే దసరా వేడుకలకు ప్రత్యేక విశిష్టత, ప్రాధాన్యతలు ఉన్నాయని, దసరా ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు నగరానికి విచ్చేసే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో రోటీన్ బందోబస్త్ లాగా కాకుండా కొంత మనసు పెట్టి భక్తిశ్రద్ధలతో బందోబస్తు విధులు నిర్వహిస్తే భక్తుల మన్ననలతో పాటు అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని తెలియజేశారు. యూనిఫాంలో విధులు నిర్వహించే సమయంలో ఇతరులు మనల్ని గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని, బందోబస్తు నిర్వహించే సందర్భంలో పాటించాల్సిన మార్గ దర్శకాలు, విధి నిర్వహణలో వ్యవహరించే తీరును ప్రతి ఒక్క పోలీసు అధికారి మరియు సిబ్బంది తెలుసుకోవాలన్నారు. మూడు షిఫ్టుల్లో బందోబస్తు విధులు నిర్వహించే ఏర్పాట్లు చేయడం జరిగింది. కాబట్టి మరింత సమర్ధవంతంగా బందోబస్తు విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది ఇతర శాఖల సిబ్బందితో గానీ మరియు వి.ఐ.పి.లతో గానీ వివాదాలకు తావులేకుండా సమన్వయం చేసుకోవాలని, ఇటువంటి బందోబస్తుల్లో సమన్వయంతో వ్యవహరిస్తే సజావుగా

సాగుతుందన్నారు. అలాగే దర్శనానికి విచ్చేసే సాధారణ భక్తులకు మొదటిగా ప్రాధాన్యత ఇచ్చి అధికారుల నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ కూడా వారితో మర్యాధగా వ్యవహరిస్తూ సక్రమంగా అమ్మవారి దర్శనం అయ్యేలా చూడాలని, అదే సమయంలో క్యూలైన్లలో ఏవిధమైన సంఘటనలకు ఆస్కారం లేకుండా క్యూలైన్లలో భక్తులు సక్రమంగా కదిలేలా కృషి చేయాలన్నారు.

బందోబస్తు సందర్భంగా నిర్దేశించిన ప్రదేశంలో విధులు నిర్వహించడంతో పాటు రిలీవర్ వచ్చే వరకు పాయింటు వదలి వెళ్ళకూడదని సిబ్బందికి తెలియజేశారు. బందోబస్తులో ప్రధానపాత్ర వహించే సెకార్డ్ ఇన్ ఛార్జ్ లు అప్పటికప్పుడు జరిగే సంఘటనలను అంచనా వేసి చురుగ్గా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా కామాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాల ద్వారా పర్యవేకించడం జరుగుతుంది. కావున అప్రమత్తంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని తెలియజేసారు.

ఈ సారి అన్నీ శాఖలను సమన్వయం చేసుకుని కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ అన్నీ శాఖలకు సంబంధించిన అధికారులు ఉంటారని, ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే కమాండ్ కంట్రోల్ కు తెలియజేస్తే వెంటనే సంబందిత అధికారులు ఆయా సెక్టర్ల అధికారులకు సమాచారం ఇచ్చి తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యంగా క్యూ లైన్ల లో మరియు హోల్డింగ్ ఏరియాలో  భక్తులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని గుర్తిస్తే వెంటనే కమాండ్ కంట్రోల్ కు తెలియజేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, క్యూలైన్ల లో భక్తులు ఫ్రీఫ్లో లో వెళ్ళేవిధంగా చూసుకోవాలని,  ఆ సెక్టర్లలలో సిబ్బందికి ఆ పాయింట్ వద్దే బ్రీఫింగ్ ఇవ్వాలని, సిబ్బందికి ఏవైనా అనుమానాలు లేదా సమస్యలు ఉంటే సంబంధిత సెక్టార్ ఇన్ ఛార్జ్ కు లేదా పోలీసు ఉన్నతాధికారుల వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. గత సంవత్సర వీడియోలను చూపిస్తూ ఎక్కడా రద్దీ ఏర్పడకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. బందోబస్తు విధులు నిర్వహించే సిబ్బందికి టిఫిన్, బోజనం వారికి సమయానికి అందించడం జరుగుతుందని, బందోబస్తు సందర్భంగా మనస్పూర్తిగా విధులు నిర్వహిస్తే ఉత్సవాలు విజయవంతం అవుతాయని తద్వారా ఆయా యూనిట్లతో పాటు పోలీస్ శాఖకు మరియు రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ.... గత నెల రోజుల నుండి నేను సి.పి.గారు ప్రతిరోజూ దసరా ఏర్పాట్లపై చర్చించుకుని అన్ని శాఖల వారితో సమన్వయం చేసుకుని పట్టిష్ట మైన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సారి ప్రత్యేకంగా విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి చిన్న విషయాన్ని కూలంకషంగా చర్చించి చర్యలు చేపట్టడం జరిగింధని తెలిపారు. భక్తులతో సంయమనం పాటిస్తూ విధులు నిర్వహించాలని, విధులు నిర్వహిస్తున్న సమయంలో మనం కూడా సామాన్య భక్తులు లాగా ఆలోచిస్తూ విధులు నిర్వహించాలని, మీరు విధులు నిర్వహిస్తున్న ప్రదేశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని గుర్తిస్తే వెంటనే సమీపంలో

ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని, టీమ్ ఎన్.టి.ఆర్. అంటే మనం అందరం అని, అందరం కలిసి కట్టుగా పనిచేసి ఈ దసరా మహోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.

వి.ఎం.సి.కమీషనర్ గారు మాట్లాడుతూ...... ఈ దసరా మహోత్సవాలసందర్భంగా మనం అందరం దాదాపు 10 వేల మంది విధులు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి ప్రదేశంలో సానిటేషన్ కు సంబంధించిన ఏమైనా ఇబ్బందులు కనపడితే వెంటనే కామాండ్ కంట్రోల్ కు తెలియజేయాలని తెలిపారు. వాటిద్వారా మేము తీసుకోవాల్సిన చర్యలు వెంటనే తీసుకోవడం జరిగింది. అన్నీ ముఖ్య ప్రదేశాలలో టాయిలెట్స్లను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఈ సారి 35 లక్షల వాటర్ బాటిల్స్ లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. 24/7 ఆయా ప్రదేశాలలో సిబ్బందితో త్వరితగతిన క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిదీ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని తెలిపారు. వర్షాలు వచ్చిన సమయంలో కూడా సంయమనం పాటిస్తూ విధులు నిర్వహించాలని, ఎక్కడైనా వర్షపు నీరు ఆగిపోతే వెంటనే తెలియజేస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతునది తెలిపారు.

ఈ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారితో పాటు జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా ఐ.ఎ.ఎస్.గారు, మునిసిపల్ కమీషనర్ శ్రీ ధ్యాన్ చంద్ ఐ.ఎ.ఎస్.గారు, డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్ గారు, శ్రీ ఉదయరాణి గారు, శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, శ్రీ సాయి ప్రసాద్ గారు, శ్రీ ఆనందరెడ్డి గారు, శ్రీ ఉదయాభాస్కర్ గారు, ఏ.డి.సి.పి.లు శ్రీ రామకృష్ణ, శ్రీ కె.కోటేశ్వర రావు గారు, అడిషనల్ ఎస్.పి.లు, ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.